బీఆర్‌ఎస్‌ను ప్రజలే గెలిపించుకుంటారు



గార్ల: ప్రచారంలో మాట్లాడుతున్న హరిప్రియ



ఇల్లెందు: పట్టణంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు

● ఇల్లెందు ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ

ఇల్లెందురూరల్: దశాబ్దకాలంగా అమలైన సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధిని కొనసాగించుకునేందుకు ప్రజలే బీఆర్‌ఎస్‌ను గెలిపించుకుంటారని ఇల్లెందు ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియ తెలిపారు. ఇల్లెందు చేశారు. మండలంలోని కొమ్ముగూడెం, లచ్చగూడెం గ్రామాలకు చెందిన పలువురు గురువారం బీఆర్‌ఎస్‌లో చేరగా, వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ప్రజలతో కలిసి హరిప్రియ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించిన ఆమె మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లుగా అత్యధికంగా నిధులు మంజూరు చేయించి ప్రతీ పల్లెలో సీసీ రహదారులు, గ్రామాల మధ్య బీటీ వేసుకున్నామని తెలిపారు. ప్రతీ కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాయని, విద్య, వైద్య సదుపాయాలు మెరుగయ్యాయని చెప్పారు. ఎన్నికల సమయంలో తప్పుడు హామీలు ఇచ్చే వారిని కాకుండా మరింత అభివృద్ధి కోసం తనను గెలిపించాలని హరిప్రియ కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు శీలం రమేష్, ఖమ్మంపాటి రేణుకతో పాటు దాస్యం ప్రమోద్‌కుమార్, ఘాజీ పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకను గెలిపించండి..

గార్ల: ఒకరి చేతుల్లో ఉండే కీలుబొమ్మను కాకుండా ప్రశ్నించే గొంతుక అయిన తనను గెలిపించి ఇల్లెందు నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియ కోరారు. గార్లలో రోడ్‌షో ద్వారా ప్రచారం చేసిన ఆమె మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన తనను ఎమ్మెల్యేగా మరోమారు గెలిపించాలన్నారు. అవకాశవాదులు పార్టీ మారినంత మాత్రాన అభివృద్ధి మారిపోదన్నారు. ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించాలని కోరారు. జెడ్పీ చైర్‌పర్సన్ బిందు, కామేపల్లి జెడ్పీటీసీ ప్రవీణ్‌నాయక్‌తో పాటు లక్ష్మణ్, రమేష్, ఉమేష్, గణేష్, ఉత్తరయ్య పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి...

ఇల్లెందు: గడిచిన ఐదేళ్ల కాలంలో ఎమ్మెల్యేగా హరిప్రియ చేసిన అభివృద్ధిని చూసి మరోమారు గెలిపించాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్‌గౌడ్, కౌన్సిలర్ కొండపల్లి సరిత కోరారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి హరిప్రియ గెలుపును కాంక్షిస్తూ పలు వార్డుల్లో వారు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ బస్తీలో మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ఇక ఎమ్మెల్యే హరిప్రియ నియోజకవర్గ రూపురేఖలు మార్చేందుకు అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. ప్రచారంలో రవినాయక్, సారిక, కోటేశ్వరరావు, నారాయణ, శ్రీనివాస్, గిరి పాల్గొన్నారు.

గెలిపిస్తే ప్రజల రుణం తీర్చుకుంటా

● ఎమ్మెల్యే అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్

డోర్నకల్: వార్డు సభ్యుడిగా కూడా గెలవని స్థానికేతరుడైన రాంచంద్రునాయక్‌కు ఎమ్మెల్యేగా పోటీ చేసే అర్హత లేదని ఎమ్మెల్యే అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మండలంలోని అమ్మపాలెం, బంజర గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించాడు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంతోపాటు డోర్నకల్ మున్సిపాలిటీపై అవగాహన లేక రాంచంద్రునాయక్ పస లేని ఆరోపణలు చేస్తున్నాడని అన్నారు. నియోజవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశానని, మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ప్రజల రుణం తీసుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నున్నా రమణ, మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, వర్తకసంఘం ప్రతినిధి కాలా మహేందర్‌జైన్, పీఏసీఎస్ చైర్మన్ బిక్షంరెడ్డి, సర్పంచులు నున్నా జయలక్ష్మి, దరంసోత్ రాంబాయి, బోయిన వెంకన్న, ఎంపీటీసీ సభ్యులు నున్నా మల్లిఖార్జున్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



డోర్నకల్: ఎమ్మెల్యేను గజమాలతో సత్కరిస్తున్న నాయకులు

బీఆర్‌ఎస్‌లో చేరిక

కురవి: ప్రజలు ఆశీర్వదించాలని, అండగా ఉంటానని డోర్నకల్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. సీరోలు మండలం చింతపల్లి ఉప సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు జెర్రిపోతుల రంగన్నగౌడ్ తన అనుచరులతో కలిసి రెడ్యానాయక్ సమక్షంలో గురువారం బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దొంగలి నర్సయ్య, బజ్జూరి పిచ్చిరెడ్డి, కొంపెల్లి సతీష్, బాలాజీ, ఎల్లయ్య, బీకోజీనాయక్ పాల్గొన్నారు.



కురవి: పార్టీలోకి ఆహ్వానిస్తున్న రెడ్యానాయక్

మరిపెడ రూరల్: రెడ్యానాయక్‌ను గెలిపించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ అన్నారు. గురువారం మరిపెడ మండలం నీలికుర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని రేక్యతండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పలువురు స్థానిక సర్పంచ్ గుడిపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ గుడిపూడి శ్రీనివాసరావు, ఎంపీటీసీ భాస్కర్, ఉపసర్పంచ్ సురేష్, నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

హోం ఓటింగ్‌లో పాల్గొన్న 226ఓటర్లు



మహబూబాబాద్/కేసముద్రం: దివ్యాంగులు, 80 సంవత్సరాలు పైబడి 12డీ ఫారం ద్వారా దరఖాస్తు చేసుకున్నవారు మానుకోట నియోజకవర్గంలో 471 మంది ఉన్నారని ఆర్వో అలివేలు గురువారం తెలిపారు. కాగా, ఈనెల 23, 24 తేదీల్లో వారికి ఇంటివద్దనే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించగా మొదటి రోజు 80సంవత్సరాలకు పైబడిన వారు 159మంది, దివ్యాంగులు 67మంది మొత్తం 226 మంది వినియోగించుకున్నారన్నారు. మిగితా ఓటింగ్ నేడు పూర్తి చేస్తామన్నారు. హోం ఓటింగ్ విధానాన్ని కేసముద్రం మండలంలోని ధర్మారంతండా జీపీ పరిధి వెంక్యాతండాలో కలెక్టర్ శశాంక గురువారం పరిశీలించారు.

దాతలు ముందుకు రావాలి

మహబూబాబాద్: మెడికల్ విద్యార్థుల పరీక్షల కోసం అవసరమైన పార్థీవ దేహాలను దానం చేసేందుకు ముందుకురావాలని తెలంగాణ నేత్ర, అవయవ, పార్థీవ దేహ దాతల అసోసియేషన్ జిల్లా కన్వీనర్ పర్కాల రవీందర్‌రెడ్డి కోరారు. జిల్లా కేంద్రానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయురాలు తాళ్లూరి అంజనీదేవి మరణానంతరం తన పార్థీవ దేహాన్ని దానం చేసేందుకు అంగీకారం తెలుపుతూ అంగీకారపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆకుల రాజు, రామకృష్ణ, సునీత, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

గార్ల: మండలంలోని సీతంపేట ఎంపీటీసీ నాగమణి గురువారం హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

బేస్‌బాల్ పోటీలకు ఎంపిక

మహబూబాబాద్ అర్బన్: జాతీయస్థాయి సీనియర్ బేస్ బాల్ పోటీలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి పి.మనోహర్ ఎంపికైనట్లు కళాశాల పీడీ శశికాంత్, బేస్ బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ కల్లూరి ప్రభాకర్ గురువారం తెలిపారు. పంజాబ్ రాష్ట్రంలోని ఈనెల 23నుంచి 27వ తేదీ వరకు 36వ సీనియర్ బేస్బాల్ పోటీల్లో పాల్గొంటాడని తెలిపారు. సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ సమ్మెట ప్రేమ్‌కుమార్, బాధ్యులు పద్మావతి, ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపకులు అభినందించారు.

ఎమ్మెల్యే వాహనం తనిఖీ

డోర్నకల్: డోర్నకల్ శివారు చెక్‌పోస్టు వద్ద గురువారం ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ వాహనాన్ని పోలీసులు, చెక్‌పోస్ట్ సిబ్బంది తనిఖీ చేశారు. ఎన్నికల ప్రచారానికి వెళ్తుండగా ఎస్సై రఘునీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వాహనాన్ని తనిఖీ చేశారు.

వెంటనే నిధులు విడుదల చేయాలి

మహబూబాబాద్: సీఎం కేసీఆర్ ఇటీవల మానుకోటకు రూ.50 కోట్లు విడుదల చేస్తూ జీఓ విడుదల చేశారని, 5 సంవత్సరాల క్రితం మంత్రి కేటీఆర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నట్లు జీఓ విడుదల చేశారు, కాని నేటికి నిధులు విడుదల కాలేదని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం అజయ్‌సారథిరెడ్డి, నీరజారెడ్డి ధర్మన్న జీఓ పత్రాలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ప్రచార వాహనం సీజ్

మహబూబాబాద్ రూరల్: ఎన్నికల కోడ్ అతిక్రమించి ప్రచారంలో వినియోగించిన బీఆర్‌ఎస్ ప్రచార వాహనాన్ని అదుపులోకి తీసుకుని సీజ్ చేశామని మహబూబాబాద్ టౌన్ ఎస్సై వి.దీపికరెడ్డి గురువారం తెలిపారు. టాటా ఎస్ ట్రాలీ వాహనం బాధ్యుడు తెల్లబోయిన గిరిపై కేసు నమోదు చేశామన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

నెహ్రూసెంటర్: విద్యుత్ సబ్‌స్టేషన్, అత్యవసర విద్యుత్ మరమ్మతుల కారణంగా నేడు ఉదయం 7గంటల నుంచి 9 గంటల వరకు పాత బజారులో విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని ఏఈ సంగీత గురువారం తెలిపారు.

గుండెపోటుతో రైతు మృతి

బయ్యారం: గుండెపోటుతో పొలం వద్ద ఓ కౌలు రైతు మృతి చెందాడు. ఈ ఘటన బయ్యారంలో జరిగింది. బయ్యారానికి చెందిన ముల్కూరి జనార్దన్‌రెడ్డి(55) కొంత భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈక్రమంలో పొలానికి నీరు పెట్టేందుకు గురువారం ఉదయం వ్యవసాయం క్షేత్రం వద్దకు వెళ్లాడు. అయితే జనార్దన్ ఇంకా ఇంటికి రాకపోవడంతో అతడి కుమారుడు రవి పొలం వద్దకు వెళ్లాడు. అక్కడ తండ్రి విగతజీవిగా పడి ఉండగా కేకలు వేశాడు. చుట్టుపక్కల రైతులు వచ్చి చూసే సరికి జనార్దన్ అప్పటికే మృతి చెందాడు.

బీరువా బహూకరణ



మహబూబాబాద్ అర్బన్: మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని జమాండ్లపల్లి ప్రభుత్వ పాఠశాలకు హెచ్‌ఎం కిషోర్ నాయక్, కుమార్తె అర్చన జ్ఞాపకార్థం రూ.10వేల బీరువాను గురువారం బహూకరించాడు.

హామీల అమలులో మోసం: కోరం

కామేపల్లి: బీఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు తీరని అన్యాయం చేసిందని.. ప్రభుత్వ పాలనలే విఫలం కావడమేకాక ఇచ్చిన హామీలన్నింటినీ విస్మరించిందని ఇల్లెందు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య ఆరోపించారు. ఆమేపల్లి మండలంలోని కొమ్మినేపల్లి, బండిపాడు, కొత్తలింగాల, సాతానిగూడెం, ముచ్చర్ల, జాస్తిపల్లి గ్రామాల్లో గురువారం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులరూ.2 లక్షల రుణమాఫీ చేయడంతో పాటు ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని తెలిపారు. గతంలో కాంగ్రెస్ హయాంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, ఆరోగ్యశ్రీ ద్వారా ఖరీదైన వైద్యం అందిందని గుర్తుచేశారు. ఆతర్వాత బీఆర్‌ఎస్ హయాంలో ఏ హామీని అమలుచేయలేదని మండిపడ్డారు. అధికార పార్టీ నాయకుల మాటలు నమ్మకుండా హస్తం గుర్తుకు ఓటు వేయాలని కనకయ్య కోరారు. కాంగ్రెస్‌తో పాటు మిత్రపక్ష పార్టీల నాయకులు బానోత్ సుజాత, తోటకూరి శివయ్య, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, మేకల మల్లిబాబుయాదవ్, అప్పన పిచ్చయ్య, ఆరెం రవి, దేవండ్ల రామకృష్ణ, నల్లమోతు లక్ష్మయ్య, రాంరెడ్డి జగన్నాథరెడ్డి, జక్కంపూడి వెంకటేశ్వర్లు, బానోత్ నర్సింహనాయక్, మేకపోతుల మహేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక...

టేకులపల్లి: టేకులపల్లి మండలం రాంపురం పంచాయతీ పాతతండాకు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు భూక్య గాంధీ కాంగ్రెస్‌లో చేరగా కోరం కనకయ్య ఆహ్వానించారు. నూనావత్ బిక్కులాల్, గుగులోత్ సక్రు, నూనావత్ భద్రు పాల్గొన్నారు.



కామేపల్లి: ప్రచారంలో మాట్లాడుతున్న కోరం కనకయ్య

కాంగ్రెస్‌తోనే ప్రతీ కుటుంబానికి సంక్షేమం

ఇల్లెందు/ఇల్లెందురూరల్: కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రతీ కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందుతాయని ఆ పార్టీ నాయకులు తెలిపారు. పార్టీ అభ్యర్థి కోరం కనకయ్యను గెలిపించాలని కోరుతూ ఇల్లెందు మండలం బాలాజీనగర్‌లో ఇంటింటి ప్రచారం చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పులి సైదులు, సర్పంచ్ పాయం స్వాతితో పాటు రంజిత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు. ఇల్లెందులోని పలు వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్, సీపీఐ, టీడీపీ నాయకులు ఎస్.కే.జానీ, బంధం నాగయ్య, ముద్రగడ వంశీ ఆధ్వర్యానప్రచారం చేశారు. పేదలకు సంక్షేమ ఫలాలు అందాలంటే కాంగ్రెస్‌కే అధికారంలోకి రావాల్సిన అవసరముందని తెలిపారు. ప్రచారంలో వారా రవి, నవీన్, స్వప్న, ఈశ్వర్, స్వరూప, అక్కిరాజు గణేష్, జీ.వీ.భద్రం, హరిబాబు, మడుగు సాంబమూర్తి పాల్గొన్నారు.



ఇల్లెందురూరల్: బాలాజీనగర్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

పాఠశాల ఆకస్మిక తనిఖీ

కేసముద్రం: డీఎస్ఈ ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్‌లో భాగంగా మండలంలోని గాంధీనగర్, వెంకట్రాంతండాలోని ప్రాథమిక పాఠశాలలను, కల్వలలోని జెడ్పీఎస్ఎస్, మోడల్‌స్కూల్‌లను జిల్లా స్టాటిస్టికల్ కోఆర్డినేటర్ సంతోష్ గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ మేరకు అటెండెన్స్ రిజిస్టర్, యుడైస్ ప్లస్ యాప్‌లో పిల్లల నమోదును వెరిఫికేషన్ చేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం బండారు నరేందర్, సీఆర్పీ ఉదయ్, ఉపాధ్యాయులు యాకాంబ్రం, తదితరులు పాల్గొన్నారు.

గెలిపిస్తే పాలేరులా సేవ చేస్తా

● ఎమ్మెల్యే అభ్యర్థి హుస్సేన్ నాయక్

నెల్లికుదురు/దంతాలపల్లి: రాష్ట్రంలో బీజేపీ అధికారంలో లేకపోయినా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని, అధికారమిస్తే పూర్తి స్థాయిలో అవినీతి లేని సుస్థిరపాలన అందిస్తామని మహబూబాబాద్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి జాటోతు హుస్సేన్‌నాయక్ అన్నారు. మండలంలోని హనుమాన్‌నగర్ తండా, జామతండా, మేచరాజుపల్లి, ఎర్రబెల్లిగూడెం, సొల్లతండా, కాచికల్, రామన్నగూడెం, నెల్లికుదురు, శ్రీరామగిరి, అలేరు గ్రామాలల్లో గురువారం ప్రచారం చేశాడు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే ఎంతో అభివృద్ధి జజుజీగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇంటికో ఉద్యోగమని చెప్పి కేసీఆర్ ఇంట్లోనే నాలుగు ఉద్యోగాలు పెట్టుకుని యువకులను మోసం చేస్తు లక్షల కోట్లు కూడబెట్టుకున్నట్లు ఆరోపించాడు. ఒక్కసారి బీజేపీకి ఓటు వేసి గెలిపిస్తే పాలేరులా సేవ చేసుకుంటానని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చందు రాజు, కిరణ్ పాల్గొన్నారు.



మహబూబాబాద్ అర్బన్: విజయలక్ష్మిఅజయ్‌లను పార్టీలోకి ఆహ్వానిస్తున్న హుస్సేన్ నాయక్

బీజేపీలో చేరిక

మహబూబాబాద్ అర్బన్: కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బీఆర్‌ఎస్‌కు వేసినట్లే అని బీజేపీ హుస్సేన్ నాయక్ అన్నారు. మాజీ కౌన్సిలర్ వెన్నమల్ల విజయలక్ష్మి అజయ్ కుమార్ బీజేపీలో చేరారు.

బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లను ఓడించడమే లక్ష్యం

మహబూబాబాద్ అర్బన్/గూడూరు: ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్న బీజేపీని గెలిపిస్తామని ఎంఎస్పీ మానుకోట జిల్లా ఇన్‌చార్జ్ గుగ్గిళ్ల పీరయ్యమాదిగ అన్నారు. గురువారం ఆయన మాట్లాడారు. మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎస్సీ వర్గీకరణకు హామీ ఇచ్చిన పీఎంమోదీ మాటపై నమ్మకంతో హుస్సేన్‌నాయక్‌ను గెలిపిస్తామన్నారు.

నాగజ్యోతిని భారీ మెజారిటీతో గెలిపించాలి

ఏటూరునాగారం: బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మానసపల్లిలో పలువురు బీఆర్‌ఎస్‌లో చేరగా లక్ష్మీనర్సింహారావు కండువాలను కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు ఎర్ర ముత్తయ్య, నాయకులు ఖాజాపాషా, వలిబాబా, రఘు, కిరణ్, రాంనర్సయ్య, శ్రీనివాస్, రామకృష్ణ పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల మద్దతు బీఆర్‌ఎస్‌కే

ములుగు: నియోజకవర్గంలో ముదిరాజ్‌ల మద్దతు బీఆర్‌ఎస్ పార్టీకేనని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు ఏర్ల వెంకన్న అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో విలేకర్లతో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా 33 వేల మంది పై చిలుకు ముదిరాజ్‌లు ఉన్నారని సీఎం కేసీఆర్ సభకు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేసిన ఘనత సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ములుగు మండలం ఇంచర్లలలో జిల్లాలోని ముదిరాజ్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయాన్ని ఖండిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు కలాలీ అనిల్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి సాదు రాజు ముదిరాజ్, ప్రచార కార్యదర్శి మెట్టు సురేష్ ముదిరాజ్ , ఇంచర్ల సర్పంచ్ మోరె రాజయ్య ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



ఏటూరునాగారం: పార్టీలోకి ఆహ్వానిస్తున్న లక్ష్మీనర్సింహారావు

కన్నాయిగూడెం: అభివృద్ధిని చూసి పలు పార్టీల కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని జిల్లా రైతు బంధు అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య అన్నారు. మండలంలోని భూపతిపురం, చిట్యాల గ్రామాల నుంచి కాంగ్రెస్‌కు చెందిన యూత్ కార్యకర్తలు మండల అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరగా బుచ్చయ్య పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కోరం చిరంజీవి, చెరప రంజిత్, కార్తిక్, సాగర్, సంతోష్, పవణ్, నవీన్, శ్రీకాంత్, రమేష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కృష్ణరావు, సీనియర్ నాయకులు కావిరి చిన్నకృష్ణ, కుందారపు శ్రీనువాస్, చింతగూడెం సర్పంచ్ దుర్గం నారాయణ, మల్లికార్జున్, వాసం పెల్లి రాంబాబు పాల్గొన్నారు.

తల్లిదండ్రులతో ఓట్లు వేయించాలి

మహబూబాబాద్ అర్బన్: విద్యార్థులు తమ తల్లిదండ్రులతో ఎన్నికల్లో తప్పనిసరిగా ఓట్లు వేయించాలిన్న బాధ్యత తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో గురువారం ఆరోగ్యం మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటుపై అవగాహన సదస్సులో డీఈఓ హాజరై మాట్లాడారు. నిజాయితీ గల నాయకున్ని ఎన్నుకోవాలని తల్లిదండ్రులకు విద్యార్థులు సూచనలు తెలియజేయాలన్నారు. అనంతరం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాటాడారు. ఇన్‌చార్జ్ హెచ్‌ఎం డాక్టర్ గిరిజారాణి, ప్రముఖ కవి గుర్రపు సత్యానారాయణ, ఉపాధ్యాయురాలు శ్రీవాణి, వసంత, విజయకుమార్, మంజుల, రాణి, శ్వేత, కౌసల్య, రజియా బేగం, చంద్రమౌళి, శ్రీలత పాల్గొన్నారు.

హెల్త్‌కార్డు అందజేయాలి

నెహ్రూసెంటర్: ప్రజలకు ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు క్రియేట్ చేసి ఇవ్వాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ అంబరీష సూచించారు. హెల్త్‌కార్డులను క్రియేట్ చేసేందుకు పీహెచ్‌సీ సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీ సిబ్బందికి బయోమెట్రిక్ డివైజ్‌లను డీఎంహెచ్‌ఓ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధార్‌కార్డుతో ఫోన్‌నంబర్‌కు వచ్చే ఓటీపీ ద్వారా, బయోమెట్రిక్ ద్వారా ఆయుష్మాన్ కార్డులను తీయొచ్చని తెలిపారు. పీఓ డాక్టర్ నాగేశ్వర్‌రావు, డాక్టర్ శ్రావణ్‌కుమార్, సీహెచ్‌ఓ కృష్ణార్జునరావు, హెల్త్ ఎడ్యుకేటర్స్ కేవీ రాజు, గీత, డీపీఓ రుక్ముద్దీన్, డీడీఎం సౌమిత్, రాజ్‌కుమార్, సూపర్‌వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

గార్ల: మండలంలోని ముల్కనూర్ పీహెచ్‌సీలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ అంబరీష్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ చేశారు.

అన్నివర్గాల ప్రజలకు అండగా ఉంటా..

● కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సీతక్క

మంగపేట: గిరిజన, గిరిజనేతర రెండు సామాజిక వర్గాలు తనకు రెండు కళ్లతో సమానమని, అన్ని వర్గాల ప్రజలకు తాను అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే సీతక్క అన్నారు. మండలంలోని రాజుపేట, వాగొడ్డుగూడెం, కత్తిగూడెం, బ్రాహ్మణపల్లి, బండారుగూడెం, అకినేపల్లిమల్లారం, మల్లూరు తదితర గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీతక్క మాట్లాడుతూ.. ఎవరో పని కట్టుకుని చెప్పే మాటలను నమ్మవద్దన్నారు.

సీతక్కను గెలిపించండి..

ములుగు: సీతక్కను గెలిపించండి.. అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామని టీపీసీసీ నాయకురాలు పావని అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో మహిళా నాయకులు స్వాతి, శ్రావణి, చైతన్య, సజ్జు, అనిత, మేఘన తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

కన్నాయిగూడెం: మండలంలోని పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. సీతక్క కండువా కప్పి ఆహ్వానించారు. చేరిన వారిలో జాడి సారక్క, దుర్గారావు, చిన్నమల్లయ్య, వెంకటయ్య, జనగం చిరంజీవి, పాగె కుమార్, బొగ్గుల సుధాకర్ తదితరులు ఉన్నారు.



మంగపేట: ప్రచార ర్యాలీ నిర్వహిస్తున్న సీతక్క

కమలాపురంలో..

బిల్టు ఫ్యాక్టరీ కార్మికులను అధికార బీఆర్‌ఎస్ పార్టీ పూర్తిగా విస్మరించిందని సీతక్క ఆరోపించారు. మలాపురంలో గురువారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. రెండు దఫాలుగా జరిగిన ఎన్నికల్లో బిల్ట్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని హామీ ఇచ్చి రాయితీలు ప్రకటించిన ప్రభుత్వం సమస్యను గాలికి వదిలేసిందన్నారు.